నమస్తే తెలంగాణ
ఆదిలాబాద్ - నిర్మల్
5 | నిజామాబాద్, సోమవారం 10 ఫిబ్రవరి 2025 | ADILABAD NIRMAL

కేటీఆర్ దిశానిర్దేశం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కేటీఆర్ సమావేశం నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులనుద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడానికి కృషి చేయాలని సూచించారు.

- ఆదిలాబాద్, ఫిబ్రవరి 9(నమస్తే తెలంగాణ)

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి చేరిన వడ్డాడి నాయకులు

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిక

- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తాంసి, ఫిబ్రవరి 9 : మండలంలోని వడ్డాడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాగాడే కిష్టయ్య, సిరిగిరి భూమయ్యలు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఆచరణకు నోచుకోని ఆరు గ్యారెంటీలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. ఏడాది కాలంలోనే అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో బలమైన వ్యతిరేకత వచ్చిందని అది భరించలేక బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. మాజీ సర్పంచ్ లింగన్న, బొల్లి శ్రీనివాస్, నాయకులు సూరం భూమన్న, అనీష్, ఫరీద్, గణపతి, తిరుపతి, కేమ గంగయ్య పాల్గొన్నారు.

బైక్ నేర్చుకుంటూ..

- అదుపుతప్పి కింద పడిన బాలుడు
- తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృత్యువాత

అనిల్ కుమార్ (ఫైల్)

భైంసా టౌన్, ఫిబ్రవరి 9 : నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని కుష్టి గ్రామానికి చెందిన మల్లయ్య తన భార్యాపిల్లలతో కలిసి కొంతకాలంగా వానల్‌పాడ్ గ్రామంలో వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. అతని కుమారుడు అనిల్ కుంటాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. శనివారం అనారోగ్య కారణాలతో అనిల్ వానల్‌పాడ్‌కు వచ్చాడు. అదేరోజు మొదటిసారి బైక్(ఫ్యాషన్ ప్లస్) నేర్చుకునే ప్రయత్నం చేశాడు. రోజు మాదిరిగానే ఆదివారం తెల్లవారుజామున తండ్రి నీరు పారించడానికి పొలానికి వెళ్లాడు. ఇదే అదనుగా భావించిన అనిల్ బైక్ తీసుకుని జాతీయ రహదారిపై డ్రైవింగ్ మొదలు పెట్టాడు. ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయి బైక్ అదుపు తప్పింది. దీంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అనిల్ తల్లి సత్యశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



Commissioner of Civil Supplies,
T.G., Hyderabad.

CCS Ref.No.IT-2/2196/2025 Dated:07.2.2025

To:
The Commissioner, ESD (MeeSeva),
Road No.7, Banjara Hills,
Hyderabad - 500 034.

The State Informatics Officer,
NIC, Hyderabad

Sir,

Sub:-Civil Supplies Department: - Acceptance of new Food Security (Ration) Cards through MeeSeva centers across the State - Instructions issued - Reg.

Ref:- 1. Memo No. 653/Mandals/A1/2014, Panchayat Raj and Rural Development Department (RD.I), dated 10.10.2014.
2. Memo No. 900/CS-I-CCS/2014, CA&E&CS Dept., dated 28.11.2014.
3. G.O. Rt. No. 1071, G.A. (Cabinet) Department, dated 08.08.2024.
4. Memo No. 1784/CS.I-CCS/2024, dated 11.01.2025, CA, F&CS Dept.
5. Memo No. IT 2/2196/2025, dated 12.01.2025.
6. Memo No. 582/Genl. L&C/2025 Dt.18.1.2025 of the CS to Govt. TG.

I invite attention to the references cited. In order to address the long-pending requests for issue of new Food Security (Ration) Cards and adding additional family members to the already existing Food Security (Ration) Cards, the Telangana Government has taken steps to streamline the process.

Vide ref 3rd cited, the Government constituted a Cabinet Sub-Committee to review eligibility criteria and procedures for issuing new Food Security (Ration) Cards and approving pending applications for adding family members to the already existing cards and their recommendation was approved by the Cabinet on 04.01.2025.

Further, vide ref 6th cited, the Chief Secretary to Government, TG has been issued instructions on new ration cards, Indiramma Indlu and Indiramma Atmiya Bharosa to all the District Collectors in the State and instructed that the applications for new Food Security (Ration) Cards / Member(s) addition, may also be collected through Praja Palana Seva Kendras (PPSKs).

I, therefore, the Commissioner, ESD (MeeSeva) is requeste to enable the services for accepting of new Food Security (Ration) cards applications in all the MeeSeva centers across the State, so that only eligible applicants get Food Security (Ration) Cards and to avoid duplicate applications.

In view of the above, the State Informatics Officer, NIC, Hyderabad is requested to enable the web Service of the ration card database to the MeeSeva for accepting the new FS Cards application though MeeSeva centers.

Yours faithfully,
Sd/-
Commissioner of Civil Supplies.

Copy to:
The OSD to Hon'ble Minister for CA, F & CS Dept. for favor of information.
All the District Collectors / CRO Hyderabad for information.
All the District Civil Supply Officers in the State.

// Attested //
Deputy Commissioner - IT

ప్రజాపాలన గ్రామసభలోరే షన్‌కార్డుల కోసంద రఖాస్తు ఇస్తున్న ప్రజలు (ఫైల్)

దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వంవిడు దల చేసిన ఉత్తర్వులు

జనం పరేషాన్

రేషన్‌కార్డుల కోసం ఉత్తుత్తి ఉత్తర్వులేనా?

- ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలంటూ ఆగ్రహం

ఆదిలాబాద్, ఫిబ్రవరి 9(నమస్తే తెలంగాణ) : రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదలకు సర్కారు ఉదాసీనత కారణంగా నిరాశ తప్పడం లేదు. రెండు రోజుల క్రితం కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శనివారం ఉదయం జనం మీసేవా కేంద్రాలకు వెళ్లగా.. సైట్ ఓపెన్ కావడం లేదంటూ నిర్వాహకులు తెలుపడంతో చేసేదేమీ లేక దరఖాస్తుదారులు వెనుదిరిగారు. రేషన్‌కార్డు కోసం ఎన్నిసార్లు దరఖాస్తులు ఇవ్వాలంటూ జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి కార్డులు అందకపోగా, ఇటీవల నిర్వహించిన ప్రజాపాలన వార్డు, గ్రామ సభల్లో ప్రజలు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు అందజేశారు. ఇప్పటికే రెండుసార్లు దరఖాస్తు చేసుకున్న పేదలకు కార్డుల అందకపోగా, కొత్త రేషన్‌కార్డులు, పాత కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం అవకాశం ఇస్తున్నట్లు ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఇందుకు సంబంధించి పౌర సరఫరాల శాఖ కమిషనర్ లేఖను విడుదల చేశారు. శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్‌కార్డులు, పాత కార్డుల్లో కొత్త సభ్యుల చేరిక, ఇతర మార్పుల కోసం మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటికే 32,727 దరఖాస్తులు

కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుంచి నాలుగు కొత్త పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జనవరి 21 నుంచి జిల్లా వ్యాప్తంగా వార్డు, గ్రామ సభలు నిర్వహించి నాలుగు పథకాల అర్హులు జాబితాను ప్రదర్శించారు. జాబితాలో పేర్లు లేనివారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా రేషన్‌కార్డులు లేని పేదలు జిల్లావ్యాప్తంగా 18705 కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేసింది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న చాలా మంది అర్హులకు రేషన్‌కార్డులు రాకపోవడంతో గ్రామ వార్డుల సభల్లో రేషన్‌కార్డుల కోసం 32,727 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని పక్కన పెట్టిన ప్రభుత్వం మరోసారి అప్లై చేసుకోవాలని సూచించగా రేషన్‌కార్డుల పంపిణీ, కొత్త సభ్యుల చేరిక, ఇతర మార్కుల కోసం ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో మరోసారి దరఖాస్తులు ఇవ్వడానికి ప్రజలు సిద్ధమయ్యారు. ఉదయం సమయంలో మీ సేవా కేంద్రాలకు పోయి సంప్రదించగా నిర్వాహకులు సైట్ ఓపెన్ కావడం లేదని చెప్పారు. కొత్త కార్డులు, మార్పులు చేర్పుల కోసం అవకాశం ఇచ్చామని, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాని ప్రభుత్వం ప్రకటించిందని పేదలు మీ సేవా నిర్వాహకులను అడుగగా సైట్ ఓపెన్ కాకుంటే తాము ఏమి చేయలేమని వారు సమాధానం ఇచ్చారు. దీంతో చేసేదేమీ లేక దరఖాస్తుల దారులు వెనుతిరుగాల్సి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల విషయంలో మరోసారి తమను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నదని పేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రెండు సార్లు దరఖాస్తు ఇచ్చామని, మరోసారి చేసుకోవాలని సూచిస్తే ఆశతో మీ సేవా కేంద్రాలకు నిరాశ మిగిలిందంటున్నారు.

ఓపెన్ కానీ సైట్

చిట్యాల్ వాగు చెక్‌డ్యాం నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల

హైటెక్ ఇసుక దోపిడీ

యంత్రాల సహాయంతో నీటిలో నుంచి ఇసుకను తోడుతున్న మాఫియా

- యంత్రాల సహాయంతో నీటిలో నుంచి ఇసుకను తోడుతున్న మాఫియా
- రోజు వందలాది ట్రాక్టర్ల ద్వారా ఇసుక డంప్
- చోద్యం చూస్తున్న రెవెన్యూ, పోలీసు అధికారులు
- కలెక్టర్ ఆదేశించినా కనిపించని చర్యలు

సోన్, ఫిబ్రవరి 9 : స్వర్ణ వాగులో నుంచి ఇసుకను హైటెక్ రీతిలో తరలిస్తున్నారు. నిర్మల్, సోన్ మండలాల్లోని స్వర్ణ వాగు పరీవాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామాల వీడీసీలు ఇసుక రవాణాకు వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో దక్కించుకున్న వారు వాగుల్లో నుంచి ఇసుకను తోడేస్తున్నారు. నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్, తల్వేద, చిట్యాల్, కౌట్ల(కె), సోన్ మండలంలోని సాకెర,గంజాల్, కడ్తాల్, మాదాపూర్, సోన్ గ్రామాల పరిధిలో ఉన్న ఇసుక రీచ్‌లలో యంత్రాల సహాయంతో ఇసుకను నిత్యం వందలాది ట్రాక్టర్ల సాయంతో బయటకు తీసి విక్రయిస్తున్నారు. వీడీసీ కమిటీలు ఇసుక వేలం నిర్వహించగా గ్రామాల్లో ఉన్న పలుకుబడి ఉన్న నేతలతో కొందరు ఇసుకను టెండర్ల ద్వారా దక్కించుకుని నీటిలో ఉన్న ఇసుకను బయటకు తీసుకొచ్చేందుకు యంత్రాలను వినియోగిస్తున్నారు. స్వర్ణ వాగుపై భూగర్భ జలాల పెంపు ఇసుక రవాణాను నియంత్రించేందుకు ప్రభుత్వం చెక్‌డ్యాంలు నిర్మించింది. చెక్‌డ్యాంల్లో పెద్ద ఎత్తున ఇసుక నిల్వలు పెరిగిపోవడంతో ఇసుకను తోడడానికి యంత్రాలను వినియోగిస్తున్నారు. నిలువెత్తు నీటిలో నుంచి యంత్రాల సహాయంతో ఇసుప బకెట్‌లను ఉపయోగించి మహారాష్ట్ర కూలీలతో ఇసుకను ఒడ్డుకు చేరుస్తున్నారు. ఆ ఇసుకను జల్లెడ సహాయంతో ట్రాక్టర్లలో పట్టి గ్రామాలు, రహస్య ప్రదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.

అధికారుల ఆదేశాలు బేఖాతారు..

స్వర్ణ వాగులో ఇసుక రవాణాపై కలెక్టర్, ఎస్పీ దృష్టి పెట్టి ఇసుక అక్రమంగా తరలిపోకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు సిబ్బందికి ఆదేశించినా నియంత్రణ చర్యలు మాత్రం కనిపించడం లేదు. అధికారులకు గ్రామస్తుల నుంచి ఫిర్యాదు వస్తే ముందుగానే ఇసుక వ్యాపారులకు సమాచారం అందించి అక్కడి నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆయా గ్రామాల్లో ఇసుక టెండర్లను దక్కించుకున్న ఇసుక మాఫియా రెవెన్యూ, పోలీసు అధికారులను మచ్చిక చేసుకుని ఇసుకను తరలిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తాజాగా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు పథకం ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఇసుక కొరత లేకుండా చూడాలని జిల్లా అధికారులు ఆదేశించినా ఇప్పటికే స్వర్ణ వాగులో ఉన్న కోట్లాది రూపాయల ఇసుక దోపిడీ జరిగినట్లు ప్రజలు బహిరంగానే విమర్శిస్తున్నారు. ఇసుకను వాగులో నుంచి తరలించిన వారు పంట చేలు, గుట్టలు, ఎవరికి కన్పించని ప్రదేశాల్లో నిల్వ చేసుకుని అక్కడి నుంచి అక్కడి నుంచి గ్రామాలకు ట్రాక్టర్లతో ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఇసుక కొరత నేపథ్యంలో మార్కెట్లో ట్రాక్టర్ ఇసుక ధర రూ.3,500 పలుకుతోంది. గ్రామ సమీపంలో ఉన్న ప్రజలు ఆ ఇసుకను కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడటానికి ప్రభుత్వం వైఖరి నిదర్శనమని వారు పేర్కొంటున్నారు.

నగదు పట్టివేత

తానూర్, ఫిబ్రవరి 9 : తానూర్ మండలంలోని బేల్‌తరోడా చెక్‌పోస్టు వద్ద రూ.3 లక్షలను పట్టుకున్నట్లు ఏఎస్సై శ్యాముల్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేపడుతున్నామన్నారు. ఈ క్రమంలో మహారాష్ట్ర నుంచి వస్తున్న టీఎస్ 18 3279 అనే నంబర్ గల వాహనంలో నిర్మల్‌కు చెందిన అమీర్‌ఖాన్ రూ.3 లక్షలు తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. డబ్బులకు సంబంధించి పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకుని జిల్లా అధికారులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు.

కుభీర్ మండలంలో..

కుభీర్, ఫిబ్రవరి 9 : సిర్పెల్లి(హెచ్) చెక్‌పోస్ట్ వద్ద ఎలాంటి పత్రాలు లేని రూ.1.53 లక్షలను పట్టుకున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా.. మహారాష్ట్రలోని హిమాయత్‌నగర్ నుంచి భైంసాకు గాయక్వాడ్ శంకర్ నగదును తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

పట్టుబడ్డ నగదును చూపుతున్న పోలీసులు